

TELTEL/2021/81472

# ప్రభ

దినపత్రిక
ప్రజ శ్రేయస్సే - ప్రభ లక్ష్యం

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా ప్రభ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

ప్రభ సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9642555562

ఎడిటర్ -బైరోజు కిషోర్ చారి | తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి - 4 | సంచిక- 191 | మంగళవారం 10-6-2025 | పేజీలు- 8 | వెల రూ 5



# చెలరేగిన మావోయిస్టులు

- మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం
- ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

**రాయ్‌పూర్, జూన్ 09,ప్రభ:**
ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు . ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు ప్రాణాలు కోల్పోగా.. పలువురు పోలీసు అధికారులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన సుక్మా జిల్లాలో సోమవారం ఉదయం చోటు చేసుకుందిఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గత కొన్ని రోజులుగా

-మిగతా 3 లో

# బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్

- భారీగా పెరిగిన పాస్ ధరలు

**హైదరాబాద్**
ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు

-మిగతా 3 లో

# 40 నిమిషాలు 20 ప్రశ్నలు


## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం




- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

**హైదరాబాద్, జూన్ 09,ప్రభ:**
మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు.

-మిగతా 3 లో





# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 09,ప్రభ:**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు.

-మిగతా 3 లో




# 10 శాతం సుంకాన్ని తగ్గించాలి

అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**న్యూఢిల్లీ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా

-మిగతా 3 లో



# తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

- ఈదురుగాలులతో వానలు

**హైదరాబాద్, జూన్ 09,ప్రభ:**
తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ

-మిగతా 3 లో

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్ దే

- గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది
- సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి

**సూర్యాపేట జూన్ 09,ప్రభ:**
గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో

-మిగతా 3 లో





# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం


- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
- మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్,జూన్ 09,ప్రభ:**
అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా

-మిగతా 3 లో

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,**
మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని

-మిగతా 3 లో

# భారత్‌లో కొత్త కరోనా కలకలం..!

XFG వేరియంట్ ఎంత ప్రమాదకరమంటే..?



**హైదరాబాద్,**
భారత్‌లో మళ్లీ కరోనా కొత్త వేవ్ కనిపిస్తున్నది. రోజులు గడిచే కొద్ది కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం కేసుల సంఖ్య 6,491 పెరిగింది. గత 24గంటల్లోనే 358 కొత్త పాజిటివ్ కేసులు రికార్డయ్యాయి. ఈ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్స్ ఎన్‌బీ1.8.1 కారణంగా తెలుస్తున్నది. తాజాగా ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇండియన్


-మిగతా 3 లో





# అంతా సిటీ ప్లానర్ మాయ.

## బఫర్ జోన్ లో సిటీ ప్లానర్ వాటా ఎంత..?



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TG-bPASS

REVOCATION LETTER
(REVOCATION OF THE BUILDING PERMISSION As per GHMC TG-bPASS ACT)

To,

Smt. RAMDULARI 2. SRI KAILASH CHAND
W/o LATE. SANWARLAL 2. S/O LATE. FATEH CHAND
H NO; 4-105/3 PIPELINE ROAD SHAPUR NAGAR QUTUBULLAPUR , MEDCHAL MALKAJGIRI
TELANGANA.

| | |
|---|---|
| Lr No | 403367/GHMC/9177/2024 |
| Date | 04-07-2024 |


Dear Sir/Madam,

**Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No: 22 PART, Street/Road: NEAR SRI KRISHNA NAGAR, Locality: GANESH NAGAR, Survey No: 229TO233, Jeedimetla(V), Qutbullapur Circle 25, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of Facts – Permission Revoked - Reg.**

**Ref:**
1. **Building Registration / Self Certification vide no : 403367/GHMC/9177/2024 dated: 07-06-2024. issued through the TG-bPASS application.**
2. **Post verification dt 04-07-2024.**

With reference to subject & references cited, it is to inform that you have obtained building permission for construction of Stilt For Parking + 3 Upper Floor In Plot No: 22 PART, Street/Road: NEAR SRI KRISHNA NAGAR, Locality: GANESH NAGAR, Survey No: 229TO233, Jeedimetla(V), Qutbullapur Circle 25, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist), based on Self Certification submitted by you and the same has been examined as per the provisions of Building Rules 2012 vide G.O.Ms No: 168 M.A. dt : 07-04-2012 & it's time to time amendments and as per the provisions of approved Master Plan etc., and it is observed that the permission has been obtained by misrepresenting the facts as stated below:

- As per remarks of the TPS and as recommended by the ACP, Circle-25, Quthbullapur, the proposals is hereby rejected
- Inspected the site and observed that the applicant has submitted the proposals for proposed Stilt + 3 upper floors in respect of Plot No. 22 PART in Sy.No.229 to 233, Situated at Jeedimetla Village duly submitted the relevant documents and LRS Approved plan and this office has inspected the site and observed the proposals are not tallying as on ground position. Hence, the proposals may not be considered and the applicant may be informed to submit the revised plans as on ground position.



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TG-bPASS

REVOCATION LETTER
(REVOCATION OF THE BUILDING PERMISSION As per GHMC TG-bPASS ACT)

To,

Sri. 1. PRASHANTH KUMAR AND 2. SMT . ARCHANA
S/o 1. LATE . SANWARLAL 2. W/O SRI ANAND KUMAR
H NO: 4-105/3 PIPE LINE ROAD SHAPUR NAGAR QUTBULLAPUR MEDCHAL MALKAJGIRI
TELANGANA.

| | |
|---|---|
| Lr No | 403337/GHMC/9170/2024 |
| Date | 04-07-2024 |

Dear Sir/Madam,

**Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No: 1 PART AND 22 PART, Street/Road: NEAR SRI KRISHNA NAGAR, Locality: GANESH NAGAR, Survey No: 229TO233, Jeedimetla(V), Qutbullapur Circle 25, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of Facts – Permission Revoked - Reg.**

**Ref:**
1. **Building Registration / Self Certification vide no : 403337/GHMC/9170/2024 dated: 07-06-2024. issued through the TG-bPASS application.**
2. **Post verification dt 04-07-2024.**

With reference to subject & references cited, it is to inform that you have obtained building permission for construction of Stilt For Parking + 3 Upper Floor In Plot No: 1 PART AND 22 PART, Street/Road: NEAR SRI KRISHNA NAGAR, Locality: GANESH NAGAR, Survey No: 229TO233, Jeedimetla(V), Qutbullapur Circle 25, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist), based on Self Certification submitted by you and the same has been examined as per the provisions of Building Rules 2012 vide G.O.Ms No: 168 M.A. dt : 07-04-2012 & it's time to time amendments and as per the provisions of approved Master Plan etc., and it is observed that the permission has been obtained by misrepresenting the facts as stated below:


- As per remarks of the TPS and as recommended by the ACP, Circle-25, Quthbullapur, the proposals is hereby rejected
- Inspected the site and observed that the applicant has submitted the proposals for proposed Stilt + 3 upper floors in respect of Plot No. 1 PART AND 22 PART in Sy.No.229 to 233, Situated at Jeedimetla Village duly submitted the relevant documents and LRS Approved plan and this office has inspected the site and observed the proposals are not tallying as on ground position. Hence, the proposals may not be considered, and the applicant may be informed to submit the revised plans as on ground position.

- బఫర్ జోన్ లో అనుమతులు ఇచ్చిన సిటీ ప్లానర్..!
- నాల కబ్జా ఇక్కడ..ఇరిగేషన్ అధికారులు ఎక్కడ..?
- జోనల్ కమిషనర్ కి తెలిసే జరుగుతుందా..?
- ప్రభుత్వం మారినా కబ్జాలు ఇక ఆగవా..?
- నాలో బఫర్ కబ్జాలని పట్టించుకోని హైడ్రా అధికారులు..!

**కుత్బుల్లాపూర్ 9,ప్రభ:**

నాలాలు కబ్జా చేసి.. ప్లాట్లుగా విక్రయించి! ఏటా వర్షాకాలంలో జిల్లాలో నాలాలు, వాగులు ఉప్పొంగి కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. విపరీతమైన ఆస్తినష్టంతో పాటు, వరద నీటితో ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో జిల్లాలో నాలాలు, వాగులు ఉప్పొంగి కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. విపరీతమైన ఆస్తినష్టంతో పాటు, వరద నీటితో ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. జల వనరులను కబ్జా చేసి, అందులోనే నివాసాలను ఏర్పరచుకోవడాన్ని సిద్ధమవుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు అటు వైపు చూడకపోవడం, నిర్లిప్తంగా వ్యవహరించడం వల్ల కాలువలు, నాలాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. కొన్ని చోట్ల నాలాలను నామరూపాల్లేకుండా పూడ్చివేసి ఇళ్లను, గృహాలను ఏర్పాటు చేస్తున్నా.. అధికారులు కళ్లకు కాసుల గంతలు కట్టుకున్నారని చెప్పవచ్చు. మరో వైపు , నాలా అనుమతులు లేకుండానే బఫర్ జోన్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులు నిలువునా మునుగుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ... జిల్లాలో ప్రధాన పట్టణాలైన కుత్బుల్లాపూర్ 25 సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల కృష్ణానగర్ కూతవేటి దూరంలో గణేష్ నగర్ లో నాలా బఫర్ దందా యథేచ్ఛగా సాగుతోంది. సహజసిద్ధంగా ప్రవహించే వరద కాలువలు, నాలాలు ప్లాట్లుగా రూపాంతరం చెందుతున్నాయి. ఏకంగా నాలా బఫర్ జోన్ ప్రాంతాల్లో ప్లాట్ నెంబర్ :1 %డ%22 లో విడివిడిగా అనుమతులు తీసుకొని జి౦3 అనుమతులతో రెండు ప్లాట్లు కలిపి అక్రమంగా ఒక ప్లాట్ గా మార్చి అక్రమంగా సెల్లార్ వేసి అనుమతులు లేకుండానే అక్రమ భవనాలు నిర్మిస్తున్నారు. నూతనంగా నిర్మిస్తున్న కుత్బుల్లాపూర్ 25 సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల శ్రీ కృష్ణానగర్, దగ్గర ప్రాంతంలోని గణేష్ నగర్ కాలనీ సర్వే నంబర్:228,233 లో ని ప్లాట్ నెంబర్:1 %డ% 22 కి ఆనుకొని ఉన్న నాలా బఫర్ జోన్ భూముల్లో పిల్లర్లు వేసి సెల్లార్ తో కమర్షియల్ భవనం నిర్మిస్తున్న కూడా.. ఇరిగేషన్, జిహెచ్ఎంసి సిటీ ప్లానర్, రెవెన్యూ, హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ప్రాంతం పూర్తిగా ఈ అక్రమ భవనం పూర్తిగా నాలా బఫర్ లో ఉండటం ఆశ్చర్యం. ఫలితంగా ఇవేమీ తెలియని పైసా పైసా కూడబెట్టి స్థలాలను కొనుగోలు చేసిన సామాన్యులు పలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అక్రమ భవనం కోసం చదును చేసి.. నాలాలు కబ్జా చేసి.. ప్లాట్లుగా విక్రయించి! జీడిమెట్ల కృష్ణ నగర్ గణేష్ నగర్ కాలనీ శ్రీ కృష్ణానగర్ సర్వే నంబర్:228,233 లో వేస్తున్న నిర్మాణం ఇది. ఈ అక్రమ నిర్మాణాన్ని అనుకుని ప్రధాన నాలా ప్రవహిస్తుంది. జీడిమెట్ల ప్రాంతం దగ్గరలో కబ్జాకు గురైన నాలా.. మళ్లీ ముందర భాగంలో తాజాగా వెలిసిన అక్రమ భవనం వద్ద నామరూపాలు లేకుండా పోయింది. కబ్జాదారులు ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని తవ్వి నాలాను పూర్తిగా చదును చేసి ప్రహరీ గోడ నిర్మించి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. నాలా బఫర్ జోన్ స్థలంలో 500 వందల గజాలలో అనుమతులు లేకుండానే అక్రమ భవనం జోరందుకున్నాయి. వరద కాలువలోనే ప్లాట్లుగా మార్చుతున్నారు. కాలువ పూడ్చివేసినా.. పట్టింపేది...? కాగా కుత్బుల్లాపూర్ 25 సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్,సిటీ ప్లానర్ నాలా బఫర్ జూన్ స్థలంలో ఏకంగా అక్రమ నిర్మాణానికి అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తుంది. కుత్బుల్లాపూర్ 25 సర్కిల్ జీడిమెట్ల శ్రీ కృష్ణానగర్ గణేష్ నగర్ కాలనీ సర్వే నంబర్:228,233 వద్ద ఆక్రమణలకు గురైన నాలా ఇది. ఈ నాలా రహదారి అవతల కొద్ది దూరంలో పూర్తిగా పూడ్చివేశారు. ఇక్కడ ఏకంగా నిర్మాణాలు చేపడుతున్నా జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ నుండి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరకు భారీగా ముడుపులు అందినట్టు ప్రచారాలు అవుతున్నాయి. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పట్టణ వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నాలా బఫర్ జోన్ లో కొనసాగుతున్న దందా పై సహకరిస్తున్న జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, సిటీ ప్లానర్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో కొందరు బడా నేతలు ఉండడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకాడుతున్నారని తెలుస్తోంది.

## నాలను మింగేస్తున్న ఘనులు..!



# అపరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్ జూన్ 9,ప్రభ:** కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్త చెదారం ఎక్కువగా ఉండటం సరైన సూపర్వైజర్ లేక కాలనీ అపరిశుభ్రంగా తయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం కాబట్టి ఇప్పుడే సరిగా లేకపోతే అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు.దోమల మందు ఫాగింగ్ స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ గారిని కోరగా వెంటనే ఎంతమాలజీ అధికారులను వారు ఆదేశించడం జరిగింది. జిహెచ్ఎంసి పార్కులో గతంలో బోర్ వేసేటప్పుడు వాకింగ్ ట్రాక్ తవ్వి మళ్లీ నిర్మించకుండా గుంతల గుంతలుగా ఉండటం వలన వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా మారింది . ఈ సమస్య కూడా పరిగణలో తీసుకుని వెంటనే ఆ ట్రాక్కు రిపేర్ చేయాలని కోరడం జరిగింది. అలాగే పార్క్ సెక్యూరిటీ రూమ్ పెచ్చులు ఊడిపోవడం వలన వచ్చేది వర్షాకాలం కాబట్టి ఆ రూమ్ కూలిపోయే అవకాశం ఉంది కావున దాన్ని కూడా కొత్త రూమ్ నిర్మించాలని ఉపక కమిషనర్ ని కోరడం జరిగింది. అట్టి పార్కులో ఎంట్రెన్స్ బోర్డు కూడా ఊడిపోవడంతో నూతన బోర్డు నిర్మించాలని ఉప కమిషనర్ ని కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడ ఉన్న ఈఈ గణేష్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**తొర్రూరు, జూన్9, ప్రభ:** భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల, డోర్నకల్, మండలలు గొల్లచర్ల, ములుకనూరు, కొత్తపేట గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాన్నారు. గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి





మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయనీ, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్లు, నాగరాజు, ఇమ్మానియేల్, శారద, తదితరులు ఉన్నారు.

**-తొర్రూరులో...**

భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తోరూరు తాసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని సోమారం హరిపురాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన రోజు అందుబాటులో లేని ప్రజలు గ్రామపంచాయతీలో గాని మండల రెవెన్యూ కార్యాలయంలో గాని భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని ఈ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన భూభారతి చట్టం ఎంత దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సందీప్, దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, వనిత, సుధాకర్, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఏఐఎస్ఎఫ్

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ**




**నంద్యాల జూన్ 9,ప్రభ:** నంద్యాల పట్టణంలోని మెడికల్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉండే మెడికల్ కళాశాల ప్రైవేటుకరణను ఆపాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ కళాశాల నందు ధర్నా అనంతరం మెలికల కళాశాల ప్రిన్సిపల్ సురేఖ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాసర్జి, జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయంలో మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 107,108 ను రద్దు చేస్తా అని పాదయాత్రలో హామీ ఇచ్చి నేడు అమలు చేయడంలో విఫలమై విద్యార్థులు,విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యని వారి మండిపడ్డారు,ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి 100% మెరిట్ ఉన్న విద్యార్థులకు న్యాయం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఉన్నటువంటి 17 మెడికల్ కళాశాలలో నిర్మాణం పూర్తి చేయాలని, పి 4 విధానంలో కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు,లేని పక్షంలో విద్యాశాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడీ, ప్రవీణ్, అసలం, ధనుష్,చందు, మహేష్, మల్లీ,అక్రం తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి





**మహబూబ్నగర్ ప్రతినిధి** తిర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాకర్జలా బుచ్చయ్య కుమారుడు కాకర్జలా ప్రకాష్ వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో DCMS చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మాజీ ఎంపీపీ లు రమేష్ నాయక్,నర్సిములు వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్,కట్ట సంతోష్ కుమార్,సర్పంచ్ లు బచ్చిరెడ్డి,మైపాల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, చుక్క మల్లయ్య యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్,పోలేపల్లి కృష్ణ, నియోజకవర్గం నాయకులు సర్పంచ్ లు ఎంపీటీసీ లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం





**కుత్బుల్లాపూర్ జూన్ 9,ప్రభ:** గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతా

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ జూన్ 9,ప్రభ:** షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ.. ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడుతన్నారు. నియోజకవర్గం ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 13న సిఐటియు మండల సదస్సును జయప్రదం చేయండి.

**సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్.**



**తొర్రూరు జూన్9, ప్రభ :** జూన్ 13న సిఐటియు తొర్రూరు మండల సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐటియు తొర్రూరు మండలం కమిటీ సభ్యులందరూ బాధ్యతగా సదస్సు జయప్రదం చేయాలని కోరారు.
ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు దుండి వీరన్న లు హాజరవుతారని మండల కమిటీ సభ్యులు విధిగా తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## వేణు ను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి 9,ప్రభ :** వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే.వేణు పుట్టినరోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, అనంతరం రాజేశ్వరరావు వేణు ను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వేణును అభినందించి పార్టీ యొక్క పటిష్టతకు అందరిని కలుపునీ పని చేయాలి అన్నారు.

## కార్పొరేటర్ మహేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది



**శేరిలింగంపల్లి జూన్ 9,ప్రభ:** అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్ కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే కార్పొరేటర్ మాట్లాడుతూ జయ శంకర్ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్లో మీడియా సమావేశంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**హైదరాబాద్ జూన్ 9,ప్రభ :** అల్వాల్లో మీడియా సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.
మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం అనేక రైల్వే లైన్లకు, ఆఫీసులకు నిలయం. జిహెచ్ఎంసి పరిధిలో రైల్వే లైన్లు అన్ని బయట ఉన్నాయి కానీ స్టేషన్లన్నీ ఇక్కడే ఉంటాయి. మొట్టమొదట ఎంపీ అయిన తర్వాత ఈ రైల్వే సమస్యల మీద ఒకటి రెండుసార్లు జిఎంతో మీటింగ్ పెట్టుకొని ఆ తరువాత రైల్వే కేంద్ర మంత్రివర్యులతో, రైల్వే బోర్డు చైర్మన్ తో రివ్యూ మీటింగ్ పెట్టి, పార్లమెంట్లో కూడా ఈ అంశాలన్నీ లేవనెత్తి అన్ని సమస్యలు ప్రస్తావించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో కోఆర్డినేషన్ కుదిరేది కాదు వారి కాంట్రిబ్యూషన్ మీరు ఎక్స్పెక్ట్ చేయొద్దు అని చెప్పిన నాడు రైల్వే మంత్రి 100% రైల్వే డిపార్ట్మెంట్ ఖర్చు చేస్తుందని ఆదేశాన్ని ఇచ్చారు.డి ఆర్ ఎమ్ సికింద్రాబాద్, డి ఆర్ ఎమ్ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ, రైల్వే అధికారులు మా ప్రజా ప్రతినిధులతో మీటింగ్ పెట్టాం. తుర్కపల్లి దగ్గర రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు శాంక్షన్ చేసింది మిగిలినవన్నీ కూడా మీరే పే చేసుకోవాలని చెప్పారు. రైల్వే మంత్రితో మీటింగ్ పెట్టి కొన్ని శాంక్షన్ తెచ్చాము. బొల్లారం రైల్వే స్టేషన్ పక్కన 1996 లో ఆర్ ఓ బి సాంక్షన్ అయ్యింది. 36 లక్షలు రూపాయలు కంపెన్సేషన్ కూడా ఇచ్చారు. 30 ఏళ్ల అయినా కూడా అక్కడ నిర్మాణం కాలేదు. బొల్లారం రైల్వే స్టేషన్ దగ్గర త్వరలోనే ఆర్ యూ బి నిర్మించబోతున్నాం. జనప్రియ సిగ్నల్ దగ్గర అండర్పాస్ ను 6.06 కోట్లతో నిర్మించబోతున్నాం.
మేడ్చల్లో ఒక ఆర్ యూ బి మేము రాకముందే నిర్మాణంలో ఉంది కానీ అది చాలా చిన్నదిగా ఉంది దానికి అదనపు నిధులు ఇచ్చి పొడిగిస్తున్నాం. గౌడవెల్లి దగ్గర ఒక సింగిల్ లేన్ ఆర్ యూ బి ఆల్రెడీ సాంక్షన్ అయ్యింది, దాన్ని కూడా అదనపు డబ్బులు ఇప్పించి లేన్ ఏర్పాటు చేయబోతున్నాం. గుండ్ల పోచంపల్లి దగ్గర కూడా గతంలో ఒక ఆర్ యూ బి శాంక్షన్ అయింది కానీ ల్యాండ్ ఎక్విజేషన్ కాకపోవటం వల్ల దాన్ని ఎవరు పట్టించుకోలేదు. ఆ ల్యాండ్ కు రైల్వే ప్రభుత్వంతో డబ్బులు ఇప్పించి దాన్ని కూడా పూర్తి చేయబోతున్నాం.అల్వాల్లో కూడా ఆరు యూ బి ను సాంక్షన్ చేసుకున్నాం.గతంలో వాజ్పేయి నగర్ లో ఒక ఆర్ యూ బి సాంక్షన్ అయ్యింది శిలాఫలకం కూడా వేశారు కానీ క్యాన్సిల్ అయిపోయింది. మేము కొత్తగా ఎస్టిమేషన్ వేయించి దాన్ని కూడా శాంక్షన్ చేయిస్తాం.నేరేడ్మెట్ లో కూడా ఒక ఆర్ యూ బి సాంక్షన్ చేసాం. ఎమ్ ఎమ్ టి రైల్వే స్టేషన్ కూడా ప్లాన్ చేస్తున్నాం. గౌతమ్ నగర్ లో కూడా ఆర్ యూ బి కోసం రిఎస్టిమేషన్ వేయించి తను కూడా పూర్తి చేస్తాం.ఫతేనగర్ బ్రిడ్జి వద్ద మెట్లు కూలిపోయి ఇద్దరు కు గాయాలయ్యాయి. నేను రైల్వే అధికారులతో మీటింగ్ పెట్టి హైదరాబాదులో ఎక్కడెక్కడ అయితే ప్రజలు రైల్వే లైన్లను ఎక్కువ దాటుతున్నారో అక్కడ ఫోటో బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాము.కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ లేనంతగా నిధులు ఇచ్చే పని చేస్తుంది. మేడ్చల్ రైల్వే స్టేషన్ కు 30 కోట్లు, అమృత్ స్టేషన్ల కింద చర్లపల్లి, సికింద్రాబాద్ లో మోటార్ రైల్వేస్టేషన్లో నిర్మాణం జరుగుతున్నాయి. కాచిగూడ, నాంపల్లి కూడా పూర్తవడానికి వస్తున్నాయి. సంవత్సరం కాకముందే బిజెపి వస్తే ఏం చేస్తారు, బిజెపికి ఓటు వేస్తే ఏం చేస్తారు అనే వాళ్లకి ఇవే సమాధానం. వరంగల్ నేషనల్ హైవే పైన ఎన్ టి పి సి చౌరస్తా, ఘట్కేసర్, మైసమ్మ గుట్ట, బీబీ నగర్ చౌరస్తాలలో అనేకమంది ప్రజలు చనిపోతున్నారని నేను పార్లమెంట్లో మాట్లాడితే వెంటనే 102 కోట్ల రూపాయలతో నాలుగు చౌరస్తాలలో బ్రిడ్జిలు కట్టబోతున్నారు.650 కోట్ల రూపాయలతో ఎల్బీనగర్ హైవే విస్తరణ జరుగుతుంది. క్రాసింగ్ కోసం ఇబ్బంది అవుతుందని చెప్తే 260 కోట్ల రూపాయలు అదనంగా ఇప్పించి బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తున్నాం.కెమికల్ ఫెర్టిలైజర్స్ అండ్ ఫార్మసిటికల్స్ లో నేను మెంబర్ గా ఉన్నాను. పార్లమెంట్ బృందాన్ని తీసుకొచ్చి ఐడిపిల్ చూపించి 800 ఎకరాల పైచిలుకు కలిగిన 30 - 40 వేల కోట్ల ఆస్తులు కలిగినటువంటి ఈ సంస్థ ఒకప్పుడు దేశానికి ఆదర్శవంతంగా ఉండేది, మందుల ధరలకు పెద్దన్న పాత్ర పోషించే ఐడిపిల్ దాన్ని కతం పండించారు అని చెప్పి, రామగుండంలో 6300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 30 ఏళ్ల తర్వాత మళ్లీ పునర్నిర్మాణం చేసి తెలంగాణ రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చేశారో అలానే జన ఔషధాల కేంద్రంగా దీనిని ఉపయోగించి టాబ్లెట్స్ అయిన ఏర్పాటు చేసే విధంగా చేయాలని కోరినం. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడమే తప్ప మరో మార్గం లేదు అనే స్థాయి నుండి నవరత్నాల పేరిట ఎలా ముందుకు పోతున్నామో, మూతపడిన వాటిని తెరిచే ప్రయత్నం చేస్తున్నాం.
బేగంపేట, విమాన్ నగర్ లో 40 ఫీట్ల కాలువ సూరారం నుండి పైనుండి వస్తుంది, 40 ఫీట్లు పొడవున్న కాలువ ఇంకో పక్క నుంచి వస్తుంది. అవి రెండూ కలిసి ముందుకు పోవాలంటే 15 ఫీట్ల నుండి పోవాలి. అక్కడ ఆ స్ట్రక్చర్ అంతా పగలగొట్టించి సమస్యను తీర్చాము.

# మినీ చెత్త డంపింగ్ యార్డ్ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్

**-దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు.**

**-స్థానిక కార్పొరేటర్ కి, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.**



**కూకట్ పల్లి, జూన్ 9, ప్రభ:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ,ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది.భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది.దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు.ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు.దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143, 144,145 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్?ని తలపిస్తోంది.పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది.రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బందే కరవయ్యారు.ఎన్టీఆర్ నగర్ మజీద్,బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136,143,144,145 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు.దీనికితోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు,జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారుల పైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు ప్రజల గోడును ఆలకించి,చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# మిర్యాలగూడ పట్టణంలో రుద్ర గెలాక్సీని ప్రారంభించిన .... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జూన్ 9, ప్రభ:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ దగ్గర్లో విజయ బార్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర గెలాక్సీ నీ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్ర గెలాక్సీనీ సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్ కు తగ్గట్టు రుద్ర గెలాక్సీలో గిఫ్ట్స్ ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ సురేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్, అడ్వకేట్ తక్కెలపల్లి శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, సీనియర్ పాత్రికేయులు పోలేపల్లి బాబు, రుద్ర గెలాక్సీ యజమాని పిన్నం వేణుగోపాల చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అబ్బిపురం గ్రామ చెంచులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆదుకోవాలి. సిపిఐ





**-అబ్బిపురం గ్రామ చెంచు కాలనీలో ఐటీడీఏలో చేర్చి గ్రామ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి. సి పి ఐ**

**మహానంది జూన్ 9,ప్రభ:**

అబ్బిపురం గ్రామ 42 చెంచు కుటుంబాలు పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని అకాల వర్షాల వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి రావడం వల్ల పురుగు పాములు వల్ల గర్భిణీ స్త్రీలు పిల్ల చిన్నపిల్లలు గ్రామ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారిని ఐటీడీఏలో చేర్చి గ్రామంలో ఇంటి నిర్మాణాలు మౌలిక వసతులు కల్పించాలని. సిపిఐ మహానంది మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా వేదికలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కి డిమాండ్స్ కూడిన వినతి ప పత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల పూర్వ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. మురళి సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామ శివారులో ప్రభుత్వ భూములలో 42 కుటుంబాల చెంచు ప్రజలు పూరి గుడిసెలు వేసుకొని దశాబ్దాలుగా 42 కుటుంబాలు జీవిస్తున్నారని ప్రభుత్వం వారి గుర్తించి ఇంటి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని పక్కా గృహాలు మౌలిక వసూలు లాంటివి కల్పించకపోవడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు వల్ల వర్షపు నీరు పూరి గుడిసెలలోనికి వచ్చి వాటిద్వారా పాములు పురుగుల వల్ల కాలనీలోని చెంచు మహిళలు గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని. చెంచు కాలనీ ఐటీడీఏలో గుర్తింపు పొందితే ఆ కాలనీలో మౌలిక వసతులు. గృహ నిర్మాణాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని ఆవేదనగా తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని చెంచు గ్రామాలను సందర్శించి కాలనీలను మోడల్ కాలనీగా ఏర్పాటు చేస్తున్నారని అదే విధంగా అబ్బిపురం గ్రామ చెంచు కాలనీ సందర్శించి ఆ కాలనీ వారికి ఐటీడీఏ ద్వారా గుర్తింపు పొందే విధంగా అధికారాలు ఇచ్చే చొరవ చూపాలని మహానంది మండల అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామ చెంచులను పరిస్థితులను. ఇబ్బందులను గుర్తించాలని పై నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అబ్బిపురం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య. గ్రామ చెంచులు రమణమ్మ. లీలమ్మ. లక్ష్మమ్మ. దుర్గమ్మ. చిన్నసత్తులు. బుజ్జమ్మ. ఈరమ్మ. తదితరులు పాల్గొన్నారు

# స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం

**కూకట్ పల్లి జూన్ 9,ప్రభ:**

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై అసహనం వ్యక్తం చేశారు. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టామని ఇక్కడ కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి





కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్ ,రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజ్ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బోయిన్పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తమ వద్దకు తీసుకువచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం,

**శేరిలింగంపల్లి జూన్ 9,ప్రభ:**

కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.నగర మేయర్ గద్వాల్ వినాయలక్ష్మి గారిని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మాదాపూర్/హాఫీజ్ పెట్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు,మంజీర పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి,నాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజులకు స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి అభినందనలు : నాగయ్య



**జూన్ 9, ప్రభ:, దేవరకొండ :**

జూన్ 9 దేవరకొండ పట్టణం ఐబి వద్ద దేవరకొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాస మల్ల నాగయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజులకు అవకాశం కల్పించినందుకు ముదిరాజ్ సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాసమల్ల నాగయ్య అన్నారు. ముదిరాజులను బిసి-డి నుండి బీసీ ఏలకు మార్చాలని ప్రభుత్వాన్ని నాగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జి లింగయ్య టి శ్రీను రెడ్డి శంకర్ శీను మధు పంగా శీను పి శ్రీను ఎన్ వెంకటయ్య పర్వతాలు మత్స్యకార డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**జూన్ 9, ప్రభ:**



అడ్లూరిని అభినందించి, ఆశీర్వదించిన మంత్రి దామోదర ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి దామోదర సామాజిక న్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్ అని పేర్కొన్న దామోదర ఎస్సీ వర్గీకరణ, కుల గుణన, బీసీల రిజర్వేషన్ల పెంపు, మంత్రి వర్గంలో నలుగురు ఎస్సీలకు స్థానం కల్పించడం, స్పీకర్గా అవకాశం ఇవ్వడం వంటి అంశాలను గుర్తు చేసుకున్న మంత్రులు

## దేవరకొండ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి ఆంజనేయులు

**జూన్ 9, ప్రభ:, దేవరకొండ**



జూన్ 9 దేవరకొండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డుపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని ఆంజనేయులు అన్నారు. నా మీద ఉంచిన నమ్మకాన్ని బాధ్యతను పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ ఆంజనేయులు అన్నారు.

## జర్నలిస్టులపై జరిగే దాడులను ఖండించిన మీడియా సంఘాలు ప్రతిపక్ష పార్టీల నాయకులు



**భువనగిరి,జూన్ 9, ప్రభ:**

సాక్షి టీవీ రిపోర్టర్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ భువనగిరి లో జర్నలిస్టులు,వివిధ రాజకీయ,పార్టీల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులో వివిధ ప్రజా సంఘాల,నాయకులు ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం,పత్రిక స్వాతంత్రాన్ని హరించాలని చూస్తుందని ఆరోపించారు.అరెస్టు చేసిన జర్నలిస్టు,శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తారని ప్రజాస్వామికంగా వ్యవహ రిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి,తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోజర్నలిస్టు సంఘాల నాయకులు యంబ నర్సింహులు, కొలుపుల వివేకా నంద, మరికొండ మల్లేష్, పాములపర్తి లక్ష్మీనారాయణ చారి,మెరుగు చెన్నయ్య కూరెల్ల మల్లేష్ చారి,ఆరే కుమార్, మాటూరి వెంకటేశ్వర్లు,పాక జహంగీర్ గడసందుల నాగరాజు దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎం.డి జమాల్ ,నిమ్మల సురేష్,ఎండి ఇంతియాజ్, శ్రీకాంత్ చారి సుజావుద్దీన్, కనక బాలకృష్ణ పోత్నాక్, ప్రమోద్ కుమార్,ఏవీ కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి బబ్లు తాడూరి నరసింహ, అంజత్ తదితరులు పాల్గొన్నారు

## మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో వెంటనే వ్యాయామ ఉపాధ్యాయుడిని (PET)నియమించాలి-

### జీర్గల్ నగేష్ మాదిగ MRPS జిల్లా బాధ్యులు



**మక్తల్: జూన్ 9, ప్రభ:**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో దాదాపుగా 790 మంది విద్యార్థులు ఉండగా రెండు సంవత్సరాల నుండి వ్యాయామ(PET) ఉపాధ్యాయుడు లేక క్రీడారంగానికి, మానసిక ఉల్లాసానికి దూరం అవుతున్నారు. ఇక్కడ చదువుకోడానికి మక్తల్ చుట్టుపక్కల ఉండే వివిధ గ్రామాల నుంచి కూలిపని చేసుకునే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే తమ పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలలో రాణించడానికి అవకాశం ఉందనుకుంటే ఇక్కడ ఉండే ఫిజికల్ డైరెక్టర్ గారు డిప్టేషన్ పై DYSO గా జిల్లా కేంద్రానికి వెళితే ఇక్కడ పేరొందిన పాఠశాలలో చదువుకునే బడుగు బలహీన వర్గాల పిల్లలు క్రీడా రంగానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వెంటనే వ్యాయామ (PET) ఉపాధ్యాయుడిని నియమించాలని ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.
సామాజిక ఉద్యమ నమస్కారములతో
జ్ఞాన ప్రకాష్ మాదిగ

## గుడి నిర్మాణం కొరకు రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులను కలిసిన నిర్మాణ కమిటీ



**జూన్ 9, ప్రభ:**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు నంది కిషన్ గారికి కాల్ చేసి నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేట్ పత్రాలను అందజేయాలని కోరగా రాష్ట్ర దేవదాయశాఖ అధికారులను కలిసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ గుడికి సంబంధించిన పత్రాలను సోమవారం కరీంనగర్ లోని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారులకు అందజేయడమైనది మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిని తమ నివాసంలో కలిసి వేణుగోపాలస్వామి ఆలయం నిర్మాణం త్వరగా అయ్యే విధంగా చూడాలని కోరగా సానుకూలంగా స్పందిస్తూ నిర్మాణంలో భాగంగా పత్రాలను పరిశీలించి కొత్తగా ఎస్టిమేట్ వేసిన తర్వాత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని తెలియజేశారు అధికారులను కలిసిన వారిలో నంది కిషన్ ఆధ్వర్యంలో ముత్యాల ప్రభాకర్ రెడ్డి చందుపట్ల లక్ష్మారెడ్డి సనుగుల ఈశ్వర్ ఉన్నారు

## మహేశ్వరం మండలంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.



**మహేశ్వరం, జూన్ 9, ప్రభ:**
వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఆయన పర్యటించారు. రామచంద్రగూడ, మన్ సాన్ పల్లి గ్రామాలలో రైతులు ఏర్పాటుచేసిన వ్యవసాయ క్షేత్రాలను వారు పరిశీలించారు. రైతులు పండిస్తున్న తోటల వివరాలు లాభనష్టాలు తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు అనంతయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి. యాదీష్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కలం స్నేహం

# మాతృ దినోత్సవ వేడుకలు







**జూన్ 9,ప్రభ:**
కలం స్నేహం వ్యవస్థాపకులు అక్షర హాలికుడు సినీ సంగీత దర్శకులు, దర్శకులు, శ్రీమాన్ గోపాల్ ఆచార్య అభిలాష మేరకు సమూహ సభ్యుల మాతృ మూర్తులకు హైదరాబాద్ నగరంలో పాదపూజ మరియు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ మహత్తర కార్యక్రమమునకు కలం స్నేహం జాతీయ గౌరవ అధ్యక్షులు అరుణ కుమారి జాతీయ ఉపాధ్యక్షులు హరి రమణ జాతీయ ప్రధాన కార్యదర్శి గీతాశ్రీ జాతీయ కోశాధికారి సావిత్రి జాతీయ కన్వీనర్ రాధిక కానుగు జాతీయ కోఆర్డినేటర్ సుధ చిత్ర స్నేహం యువ అడ్మిన్ కృష్ణ మోహిని సహాయ సహకారములను అందించారు. "మాకు జన్మను ఇచ్చి తెలుగు భాషను ఉగ్గుపాలతో రంగరించి నేడు సాహిత్యంలో మాకంటు ఒక గుర్తింపును అందించిన మా మాతృదేవతలకు మా కనులు ఎదుట సన్మానం జరగడం, అది మా ఆధ్వర్యంలో జరగడం మా పూర్వ జన్మ సుకృతం. ఇంతటి అద్భుత అవకాశం అందించిన శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారికి మా వందనం" అంటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి విచ్చేసిన కలం స్నేహం సమూహ సభ్యులు ముక్తకంఠంతో సభాముఖంగా తెలిపారు. మా పిల్లల ఎదుగుదలను చూసిన మాకు సాహిత్య రంగంలో వారు చేస్తున్న కృషిని కూడా చూసే మహత్తర తరుణం ఇది. మా పిల్లలని మమ్మల్ని ఒక సాహిత్య వేదికపై చేర్చి కనీ వినీ ఎరగని రీతిలో ఘన సన్మానం అందించడం మాకు తెలిసిన మేరకు ఎక్కడ జరగని ఒక అద్భుతం. ఇంతటి అవకాశం కల్పించిన వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య గారికి ప్రేమతో కూడిన ఆశీర్వాదాలు అని ఆత్మీయ అతిథులుగా హాజరైన సమూహ సభ్యుల మాతృమూర్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉదయం దీప ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో గాయత్రి గారు భక్తి గీతం పాడారు అనంతరం చిన్నారులు యశస్విత శరణ్యలు నాట్యంతో కనివిందు చేశారు. కార్యక్రమం ఆద్యంతం కవితలు పాటలు ఆటలతో కొనసాగినది. ఈ మాతృ దినోత్సవ వేడుకలలో
పాల్గొన్న మాతృ మూర్తులు వారి పిల్లలు వరుసగా
వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరత్నమ్మ( స్నిగ్ధసంస్కృతి)
హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు
డా. విజయలక్ష్మి( డా. బి వి ప్రణవి)
జగిత్యాల జిల్లా అధ్యక్షులు
రచన ( విజయ లక్ష్మి)
వనజ (పద్మ)
సింధు (కూరపాటి సుజాత)
నిఖిలేశ్వరి (విజయలక్ష్మి)
సౌమ్య(సముద్రాల సువర్ణ)
గాయత్రీ చిరుమామిళ్ల (నాగేంద్రమ్మ)
దివ్య రాణి (తిరునగరి సరస్వతి)
సంధ్యా జంగాల (విజయలక్ష్మి)
సుకిత (శివకోటి వసుధ)
కూరేశం శ్రావ్య (కూరేశం జయ)
శ్రావ్య (పుష్పలత,)
సౌమ్య ( జయ కూరేశం)
మద్దూరి సౌమ్య (జ్యోతి కర్పూరం)
వనజ (పద్మ)
మిరియాల లలిత( శివాని భావన సంతోషి)
మానస , గాయత్రి, శ్వేత గార్లు వారి వారి మాతృ



దేవతలతో విచ్చేసి కార్యక్రమమును విజయవతం చేయడంలో ముఖ్యపాత్రవహించారు
కలం స్నేహం స్వర స్నేహం కథా స్నేహం చిత్ర స్నేహం నాట్య స్నేహం సభ్యులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమము విజయోత్సవం లో ముఖ్య భూమిక పోషించారు.
జాతీయ ప్యానల్ సభ్యులు, సమూహ సభ్యులు కుటుంబ సభ్యులు విచ్చేసిన ఈ కార్యక్రమం స్నేహాల వనంలో కన్న తల్లికి అనురాగార్చన అంటు వచ్చిన సభ్యులు కొనియాడారు. మాతృప్రేమకు ఏదీ సమానం కాదు. తల్లి అభిమానమును కొలవడానికి ఏ కొలమానం సరిపోదు. కలం స్నేహం వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య యోచనలో భాగంగా కలం స్నేహం సభ్యుల మాతృమూర్తుల చిత్రాలతో కూడిన, అందమైన కవిత రాసిన బహు చక్కని జ్ఞాపికను వారి కుటుంబ సభ్యులు మరియు వారి సన్నిహితులైన స్నేహితుల మధ్యన వారికి అందజేసి, సగౌరవంగా సత్కరించి కలం స్నేహం తో కలిసి నడిచిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.

## పట్టణంలో ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో నిరసన...డబ్బికార్ మల్లేష్


**మిర్యాలగూడ జూన్ 9, ప్రభ:**
పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురం లోని మురికి కాల్వను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం ముత్తిరెడ్డి కుంట మురికి కాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బిడ్జిల వద్ద కంపచెట్టు, పిచ్చి మొక్కలు, మురికి నీటితో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన సిల్ట్ బ్రిడ్జిలపైనే వేసి క్లీనింగ్ చేయలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని ఇప్పుడు వర్షాలు పడితే నీరు పారకుండా బ్రిడ్జిలో జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే



అవకాశం ఉందని చెప్పారు. నామ మాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో ఉన్న సిల్టును పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి



బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.




# లేడీ మాఫియా డాన్‌గా కీర్తి సురేశ్

బాలీవుడ్‌లో 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది మహానటి కీర్తి సురేశ్. ఇందులో ఈమె ఓ మాఫియా డాన్‌గా కనిపిస్తుందట. రీసెంట్‌గా ఈ విషయంపై బాలీవుడ్ మీడియా కీర్తి సురేష్‌ని ప్రశ్నించింది. కీర్తి మాట్లాడుతూ 'ఇదొక ఛాలెంజింగ్ రోల్. నటిగా నాకు మాత్రమే ఇలాంటి పాత్రలు దక్కడం అదృష్టం. ఇందులో నా గెటప్, శారీరక భాష పెక్యులర్‌గా ఉంటాయ్ దర్శకుడు ధర్మరాజ్ శెట్టి అద్భుతమైన కాన్సెప్ట్‌తో 'అక్క'ను తీర్చిదిద్దుతున్నారు. కథానుగుణంగా రాధికా ఆప్టే ఈ సిరీస్‌కి కథానాయిక. మరి 'అక్క' ఎవరు? అనే విషయం మాత్రం సస్పెన్స్.' అంటూ అందంగా నవ్వేసింది కీర్తి సురేశ్. ప్రతిష్టాత్మక యష్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ సిరీస్ రూపొందుతున్నది.



# బాలయ్య ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పిస్తున్న అఖండ 2 టీజర్..


## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న సీన్స్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం అఖండ2. తొలి పార్ట్ సూపర్ హిట్ సాధించడంతో రెండో పార్ట్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. రేపు బాలయ్య బర్త్ డే సందర్భంగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తుంది. బాలయ్య తనదైన శైలిలో డైలాగ్స్‌తో అదరగొట్టారు. 'నా శివుడి అనుమతి లేనిదే.. ఆ యముడు కన్నెత్తి చూడడు.. నువ్వు చూస్తావా..' అంటూ చెప్పిన డైలాగ్ చాలా బాగుంది.ఇక తమన్ ఎప్పటి మాదిరిగానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో అదరగొట్టేశారు.. మొత్తంగా టీజర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక ఈ టీజర్‌తో చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. డైరెక్టర్ బోయపాటి మార్క్ కనిపించేలా బాలయ్య 'అఖండ రుద్ర తాండవం' గూస్ బంప్స్ తెప్పిస్తోంది. 'శంభో' అంటూ హిమాలయాల బ్యాక్ గ్రౌండ్‌తో టీజర్ ప్రారంభం కాగా.. సింహం శివుడి రూపంలో ఉందా అన్నట్లుగా బాలయ్య ఎంట్రీ అదిరిపోయింది. గతంలో ఎప్పుడు కనిపించని విధంగా బాలయ్య కనిపించే సరికి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోతుంది. త్రిశూలం చేతబట్టి, ఒళ్లంతా విబూదితో జటాజూటధారియై.. ధర్మాన్ని కాపాడేందుకు సాక్షాత్తూ పరమశివుడే సింహం రూపంలో వస్తున్నాడా అన్నట్టుగా బాలయ్యని పవర్ ఫుల్ లుక్‌లో చూపించారు బోయపాటి. అభిమానుల అంచనాలని ఏమాత్రం తగ్గకుండా పవర్ ఫుల్ యాక్షన్‌తో గూస్ బంప్స్ తెప్పించేలా బాలయ్యను చూపించారు బోయపాటి. వేదం చదివిన శరభం యుద్ధానికి ఎదిగింది అంటూ సాగే డైలాగ్ మూవీపై హైప్ పెంచింది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాత రామ్ ఆచంట, గోపిచంద్ ఆచంట నిర్మిస్తున్నారు.ఈ సినిమాను నందమూరి తేజస్విని సమర్పించడం విశేషంగా మారింది. ఇక ఈ సినిమాలో సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్నారు. అయితే నట సింహం బాలయ్య బర్ డే సందర్భంగా విడుదలైన టీజర్ నెట్టింట హల్‌చల్ చేస్తుంది.



# కుర్రహీరోయిన్స్‌కు పోటీ ఇస్తున్న బొమ్మరిల్లు బ్యూటీ

ఒకప్పుడు తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఇప్పుడు టాలీవుడ్ కు దూరం అయిన హీరోయిన్స్ లో జెనీలియా ఒకరు. ఇప్పటికీ చాలా మంది అభిమాన హీరోయిన్ జెనీలియానే.. అప్పటికే ఈ ముద్దుగుమ్మ తన నటనతో పాటు అందంతో ఆకట్టుకుంది. చిన్న వయసులోనే నటిగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. తుజే మేరీ కసమ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించారు. తొలి చిత్రంలోనే ఏర్పడిన వీరిద్దరి పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారింది.బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జెనీలియా.. ఆ తర్వాత వరుస సినిమాలతో అలరించింది. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. తెలుగులో బొమ్మరిల్లు సినిమాతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సత్యం (2003), సై (2004), బొమ్మరిల్లు (2006), ఢీ (2007), రెడీ (2008), కథ (2009) వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ముఖ్యంగా బొమ్మరిల్లు చిత్రంలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు (ఉత్తమ నటి – తెలుగు) లభించింది.ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యింది. బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది హిందీలో మస్తీ (2004), జానే తు... యా జానే నా (2008), తమిళంలో సంతోష్ సుబ్రమణియం (2008) వంటి చిత్రాల్లో నటించి విజయం సాధించింది. ఇప్పటికీ తరగని వయసుతో జెనీలియా పేక్షకులను కట్టిపడేస్తుంది. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.




# అనుకున్న తేదీకే నితిన్ 'తమ్ముడు'.. ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన టీం.!

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు. వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జూలై 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' కూడా జూలై 04న రానుండటంతో ఈ సినిమా వాయిదా పడుతుందని అందరూ అనుకున్నారు. అయితే ఈ వార్తలకు చెక్ పెడుతూ తాజాగా అనుకున్న తేదీకే ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం రిలీజ్ చేయనున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించింది.ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

# 'హరిహర వీరమల్లు' కొత్త రిలీజ్ డేట్ అదేనా..

## వైరలవుతున్న పోస్ట్.!




పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'హరి హర వీర మల్లు'. ఈ సినిమా ఇటీవల వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న రావాల్సిన ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల కారణంగా ఆలస్యం అవుతుండడంతో వాయిదా వేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ సినిమాకు విడుదల తేదీకి సంబంధించి తాజాగా మరో అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూన్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఓవర్సీస్‌కి చెందిన డిస్ట్రిబ్యూటర్స్ పెట్టిన ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ పోస్ట్‌లో హరిహర వీరమల్లు జూన్ 26న రాబోతుందంటూ పోస్ట్ పెట్టారు. కాగా దీనిపై చిత్రబృందం అధికారికంగా స్పందించాల్సి ఉంది.ఎ.ఎమ్. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఎ.ఎమ్. రత్నం సమర్పణలో, మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ. దయాకర్ రావు ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరోవైపు హరిహర వీరమల్లు నిర్మాతకి ప్రైమ్ వీడియో కండిషన్ పెట్టినట్లు తెలుస్తుంది.

Edited, printed and owned by **BHIROJU KISHORE CHARY,**printed at **SHIVA KESHAVA PRINTERS** ,FLAT NO .30, BLOCK NO.8, RAJEEVHEELS JAGATH-GIRIGUTTA QUTHBULLAPUR, MEDCHAL,(MALKAJGIRI)editor BHIROJU KISHORE CHARY,RNI Regn No TELTEL 2021/81472